Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 3] AMARAVATI, SATURDAY, 18th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 18th March, 2023.

## L. A. Bill No. 3 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH DOTTED LANDS (UPDATION IN RE-SETTLEMENT REGISTER) ACT, 2017.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh Dotted lands (Updation in Re-settlement Register) (Amendment) Act, 2023. Short Title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 29th December,'2022.

2. In the Andhra Pradesh Dotted lands (Updation in Re-settlement Register) Act, 2017, in section 2, for clause (b), the following shall be substituted, namely,- Amendment of Section 2. Act No. 10 of 2017.

"(b) "Dotted Lands" means the lands against which dots were marked in the pattadar column and/or remarks column of the Re Settlement Register or lands where the pattadar column and/or remarks column of the Re-settlement Register was left blank or lands where the expression "Anadheenam" is mentioned in the

pattadar column and/or remarks column of the Re-settlement Register, during the Resurvey and Settlement operations.".

Repeal and savings. Ordinance No. 16 of 2022.

3. (1) The Andhra Pradesh Dotted lands (Updation in Re-settlement Register) (Amendment) Ordinance, 2022, is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

Some of the District Collectors have informed that there are lands in their Districts where the pattadar column and remarks column of the Re-settlement Register have been left blank at the time of Resurvey and settlement registers. Farmers are now filing applications for Updation of such lands in RSR as patta lands in terms of Andhra Pradesh Dotted lands (Updation in Re-settlement Register) Act, 2017 (A.P. Dotted Lands Act for short). Since it was observed that in RSR the lands were recorded blank in pattadar/remarks columns, the provisions of the A.P. Dotted Lands Act could not be applied in such cases. Therefore, Collectors have requested that lands with blanks may be permitted to be removed from the list of prohibited properties in terms of the A.P. Dotted lands Act.

The District Collector, Anakapalli has requested to provide a mechanism to de-notify lands from the list of prohibited properties notified U/s 22-A of Registration Act, 1908, which are classified as Government Dry/Wet/ID and where the remarks column of the RSR shows the expression "Anadheenam". The Collector has requested that such lands may be permitted to be removed from the list of prohibited properties in terms of the provisions of the A.P. Dotted Lands Act.

The present Bill seeks to provide for removal of "Blank" Lands and "Anadheenam" Lands from the list of prohibited properties under section 22-A of the Registration Act, 1908, in terms of the provisions of the A.P. Dotted Lands Act.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Dotted Lands (Updation In Re-Settlement Register) Act, 2017.

As the Legislature of the State of Andhra Pradesh is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register) (Amendment) Ordinance, 2022 (A.P. Ordinance No. 16 of 2022) was promulgated by the Governor on 28th December, 2022, which was published in Andhra Pradesh Gazette dated 29th December, 2022.

The bill seeks to replace the said ordinance and to give effect to the above decision.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Dotted lands (Updation in Re-settlement Register) (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 18వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 3వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ డాటెడు (చుక్కలు వేయబడిన) భూముల (పునర్ నిర్ధారణ రిజిస్టరును ఆ తేదీ వరకు సవరించు) చట్టము, 2017ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ డాటెడు (చుక్కలు వేయబడిన) భూముల (పునర్ నిర్ధారణ రిజిస్టరును ఆ తేదీ వరకు సవరించు) (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. *సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.*

(2) ఇది, 29 డిసెంబరు, 2022వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ డాటెడు (చుక్కలు వేయబడిన) భూముల (పునర్ నిర్ధారణ రిజిస్టరును ఆ తేదీ వరకు సవరించు) చట్టము, 2017లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (బి)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- *2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2017లోని 10వ చట్టము.*

"(బి) "డాటెడు భూములు" అనగా రీసర్వే మరియు నిర్ధారణ ప్రక్రియలు జరిగే సమయంలో పునర్ నిర్ధారణ రిజిస్టరులోని పట్టాదారు గడి మరియు/లేదా రిమార్కుల గడిలో చుక్కలు గుర్తించబడిన భూములు లేదా పునర్ నిర్ధారణ రిజిస్టరులోని పట్టాదారు గడి మరియు/లేదా రిమార్కుల గడిలో ఖాళీగా వదిలివేసిన భూములు లేదా పునర్ నిర్ధారణ రిజిస్టరులోని పట్టాదారు గడి మరియు/లేదా రిమార్కుల గడిలో "అనాధీనమ్" అను పదబంధమును పేర్కొనబడిన భూములు అని అర్థము;".

3. (1) ఆంధ్రప్రదేశ్ డాటెడు (చుక్కలు వేయబడిన) భూముల (పునర్ నిర్ధారణ రిజిస్టరును ఆ తేదీ వరకు సవరించు) (సవరణ) అధ్యాదేశము, 2022 ఇందుమూలముగా రద్దు చేయబడినది. *రద్దు మరియు మినహాయింపులు. 2022లోని 16వ అధ్యాదేశము.*

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

రీసర్వే మరియు నిర్ధారణ రిజిస్టర్ల సమయంలో పునర్ నిర్ధారణ రిజిస్టరులోని పట్టాదారు గడిని మరియు రిమార్కుల గడిని ఖాళీగా వదలివేసిన భూములు తమ జిల్లాలలో ఉన్నట్లుగా కొందరు జిల్లా కలెక్టర్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ డాటెడు (చుక్కలు వేయబడిన) భూముల (పునర్ నిర్ధారణ రిజిస్టరును ఆ తేదీ వరకు సవరించు) చట్టము, 2017 (సంక్షిప్తంగా ఆంధ్రప్రదేశ్ డాటెడు భూముల చట్టము)ను అనుసరించి పట్టా భూములుగా ఆర్ఎస్ఆర్‌లో అట్టి భూములను ఆ తేదీ వరకు సవరించుట కొరకు రైతులు దరఖాస్తులను ఇప్పుడు దాఖలు చేయుచున్నారు. భూములను ఆర్ఎస్ఆర్‌లోని పట్టాదారు/రిమార్కుల గడులలో ఖాళీగా నమోదు చేసినట్లుగా గమనించినందున, అట్టి కేసులలో ఆంధ్రప్రదేశ్ డాటెడు భూముల చట్టములోని నిబంధనలను వర్తింపచేయుటకు వీలుపడలేదు. అందుచేత, ఆంధ్రప్రదేశ్ డాటెడు భూముల చట్టము ననుసరించి నిషేధ ఆస్తుల జాబితా నుండి ఖాళీగా చూపించిన భూములను తొలగించుటకు అనుమతించవచ్చునని కలెక్టర్లు కోరడము జరిగినది.

ప్రభుత్వ మెట్ట/మాగాణి/బడిగా వర్గీకరించబడి మరియు ఆర్ఎస్ఆర్ రిమార్కుల గడిలో "అనాధీనమ్" అను పదబంధమును చూపిన చోట, రిజిస్ట్రేషను చట్టము, 1908లోని 22-ఏ పరిచ్ఛేదము క్రింద అధిసూచించబడిన నిషేధ ఆస్తుల జాబితా నుండి భూములను అధిసూచన రహితంగా చేయుటకుగాను ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అనకాపల్లి జిల్లా కలెక్టరు కోరినందున, ఆంధ్రప్రదేశ్ డాటెడు భూముల చట్టములోని నిబంధనల ననుసరించి నిషేధ ఆస్తుల జాబితా నుండి తొలగించబడుటకు అట్టి భూములను అనుమతించవచ్చునని కలెక్టరు కోరడము జరిగినది.

ఆంధ్రప్రదేశ్ డాటెడు భూముల చట్టములోని నిబంధనల ననుసరించి రిజిస్ట్రేషను చట్టము, 1908లోని 22-ఏ పరిచ్ఛేదము క్రింద నిషేధ ఆస్తుల జాబితా నుండి "ఖాళీ" భూములు మరియు "అనాధీనమ్" భూములను తొలగించుట కొరకు నిబంధించుటకు ప్రస్తుత బిల్లు ఉద్దేశిస్తున్నది.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ డాటెడు (చుక్కలు వేయబడిన) భూముల (పునర్ నిర్ధారణ రిజిస్టరును ఆ తేదీ వరకు సవరించు) చట్టము, 2017ను తగిన విధముగా సవరించవలెనని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రొరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున 28, డిసెంబరు 2022వ తేదీన మాన్యశ్రీ గవర్నరు జారీచేసిన ఆంధ్రప్రదేశ్ డాటెడు (చుక్కలు వేయబడిన) భూముల (పునర్ నిర్ధారణ రిజిస్టరును ఆ తేదీ వరకు సవరించు) (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లోని 16వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను ఆంధ్రప్రదేశ్ గెజెటునందు 29, డిసెంబరు 2022వ తేదీన ప్రచురించబడినది.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ డాటెడు (చుక్కలు వేయబడిన) భూముల (పునర్ నిర్ధారణ రిజిస్టరును ఆ తేదీ వరకు సవరించు) (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.